క్లుప్తంగా

ఎరువుల కొరత లేకుండా చూడాలి



రైతులకు డీఏపీ ఎరువును అందజేస్తున్న దృశ్యం

సోంపేట: ఖరీఫ్ సీజన్‌లో రైతులకు ఎరువులు కొరత లేకుండా ప్రభుత్వం, అధికారులు చర్యలు తీసుకోవాలని పలాసపురం సర్పంచ్ తడక జోగారావు కోరారు. పలాసపురం రైతు సేవా కేంద్రం వద్ద డీఏపీ ఎరువును సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొద్ది రోజులుగా రసాయన ఎరువులు దొరక్క రైతులు ఇబ్బందులు పడ్డారన్నారు. కొరత సమస్యలేకుండా చూడడంలో ప్రభుత్వం విఫలం అయ్యిందన్నారు. ఇప్పటికైనా రైతులకు సక్రమంగా కావలసిన ఎరువులు అందించాలని కోరారు. వీఏఏ జీవిత పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

ఇచ్ఛాపురం రూరల్: రత్తకన్నకు చెందిన టీడీపీ నాయకుడు ఉప్పు హరికృష్ణ బహుదానది నుంచి ఇసుకను ట్రాక్టర్‌తో అక్రమంగా తరలిస్తుండటంతో రూరల్ ఎస్‌ఐ ఇ.శ్రీనివాస్ కేసు నమోదు చేశారు. సోమవారం ఎస్‌ఐ శ్రీనివాస్ తన సిబ్బందితో కొళిగాం వెళ్తుండగా, అదే రహదారి గుండా కొళిగాం బహుదానది నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా హరిపురం వద్ద అడ్డగించి అదుపులోకి తీసుకున్నారు. అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే ట్రాక్టర్‌ను సీజ్‌చేసి వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్సై హెచ్చరించారు.

గణేష్ మండపాల ఏర్పాటుకు అనుమతులు తీసుకోవాలి



పోలీస్ సిబ్బందితో మాట్లాడుతున్న తహసీల్దార్ వెంకటరావు

ఇచ్ఛాపురం రూరల్: మండలం, మున్సిపాలిటీ పరిధిలో వినాయక చవితి ఉత్సవాలకు సంబంధించిన అన్ని అనుమతులు నిర్వాహకులు తీసుకోవాలని తహసీల్దార్ ఎస్.వెంకటరావు అన్నారు. సోమవారం ఆయన తన కార్యాలయంలో ఇచ్ఛాపురం రూరల్, టౌన్ పోలీస్ సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఉత్సవ విగ్రహాలను రోడ్డుకు అంతరాయం లేకుండా, ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయాలని, కమిటీ సభ్యుల వద్ద ఆధార్, చిరునామా, ఫోన్ నంబర్లు సేకరించాలని అన్నారు. సీఐ ఎం.చిన్నంనాయుడు, రూరల్, టౌన్ ఎస్‌ఐలు ఇ.శ్రీనివాస్, ఇ.చిన్నంనాయుడు, ఉప తహసీల్దార్ సదాశివుని గురుప్రసాద్ ఉన్నారు.

రైతుల సమస్యలు పరిష్కరించాలి



తహసీల్దార్ కార్యాలయం వద్ద కొర్లాం గ్రామం రైతులు

సోంపేట: కొర్లాం గ్రామపంచాయతీ పరిధిలోని సర్వే నంబర్ 90 నుంచి 110 సర్వే నంబర్ పరిధిలోని రైతుల సమస్యలు పరిష్కరించాలని రైతులు కోరారు. ఈ మేరకు తహసీల్దార్ కె.అప్పలస్వామిని తన కార్యాలయంలో సోమవారం కలిసి వినతి పత్రం అందజేశారు. సర్వే నంబర్లకు సంబంధించి వన్-బీలు రాకపోవడంతో ఖరీఫ్ సీజన్‌లో ఈక్రాప్ కావడం లేదన్నారు. సదరు భూములకు రసాయన ఎరువులు కూడా దొరకలేదని తెలియజేశారు. అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు.

సీడ్ బాల్స్ పంపిణీ



సూదికొండలో సీడ్ బాల్స్ విసిరే కార్యక్రమంలో అభిమానులు

కాశీబుగ్గ: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజును అభిమానులు సోమవారం జరుపుకున్నారు. ఇందులో భాగంగా గ్రీన్‌ఆర్మీ సభ్యులు సీడ్‌బాల్స్‌ను పంపిణీ చేశారు. అలాగే కాశీబుగ్గ సూదికొండ వెనుకభాగంలో విత్తనబంతులు విసిరారు. అభిమానులు హరీష్ కుమార్ శ్రీకాంత్, కోన కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. అలాగే మందసలోని అన్న క్యాంటిన్ వద్ద డాక్టర్ దుర్గారావు, సంతోష్ పండా, మందస అభిమానుల ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. కాశీబుగ్గ బస్టాండ్ వద్ద సంత మైదానంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



కాశీబుగ్గ: సంత మైదానంలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు తదితరులు



కవిటి: కొత్తపుట్టుగలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు



నందిగాంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న సమన్వయకర్త పేరాడ తిలక్ తదితరులు



కోటబొమ్మాళి: రైతు బజార్ వద్ద వైఎస్సార్ విగ్రహానికి నివాళలర్పిస్తున్న జెడ్పీటీసీ వెంకటరమణారావు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు

మరుపురాని మహానేత వైఎస్సార్

మరుపురాని మహానాయకుడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అని వక్తలు కొనియాడారు. వైఎస్సార్ 15వ వర్ధంతిని ఊరూరా సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సేవా కార్యక్రమాలు చేపట్టారు. రాజన్న పాలనను గుర్తు చేసుకున్నారు. అమలు చేసిన సంక్షేమం, అభివృద్ధి పథకాలతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అన్నిరంగాల్లో ముందజలో నిలిచిందన్నారు. మహానేత రూపకల్పన చేసిన 108, 104, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాలు అన్నివర్గాలకు అండగా నిలిచాయన్నారు. భౌతికంగా ఆయన లేక పోయినా ప్రజల గుండెల్లో చిరస్మరణీయ ముద్ర వేసుకున్నారని కొనియాడారు. కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వైఎస్సార్‌సీపీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.



టెక్కలిలో మహానేత విగ్రహానికి నివాళులర్పిస్తున్న కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి, డీసీసీ అధ్యక్షుడు పరమేశ్వరరావు



కవిటి: జగతిలో రాజన్న విగ్రహానికి జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ నివాళులు



ఇచ్ఛాపురం రూరల్: లొద్దపుట్టిలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్సీ రామారావు, జెడ్పీ చైర్‌పర్సన్ విజయ



టెక్కలి: వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ టెక్కలినియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్ తదితరులు



కాశీబుగ్గ: మందస మండలం హరిపురంలో మహానేతకు నివాళులర్పిస్తున్న ఎంపీపీ దొక్కరి దానయ్య తదితరులు



నందిగాం: మర్లపాడులో వైఎస్సార్ విగ్రహానికి అభిమానుల క్షీరాభిషేకం



టెక్కలి: రాజన్న విగ్రహానికి నివాళులర్పిస్తున్న యాదవ సంఘం నాయకుడు గురునాథ్‌యాదవ్



వజ్రపుకొత్తూరు రూరల్: అక్కుపల్లిలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్



వజ్రపుకొత్తూరు రూరల్: దోకులపాడులో వైఎస్సార్‌కు పార్టీ నాయకుల నివాళి



కోటబొమ్మాళి: కొత్తపేటలో రాజన్న విగ్రహానికి నివాళులర్పిస్తూ..



కంచిలి రైల్వేస్టేషన్ కూడలిలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ తదితరులు



ఇచ్ఛాపురం సీహెచ్‌సీలో రోగులకు పండ్లు, రొట్టెలను పంపిణీ చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎమ్మెల్సీ నర్తు రామారావు తదితరులు



కాశీబుగ్గ: భేతాళపురంలో వైఎస్సార్‌కు అభిమానుల నివాళి



సంతబొమ్మాళి: నౌపడలో వైఎస్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న పీఏసీఎస్ అధ్యక్షుడు కెల్లి జగన్నాయకులు తదితరులు



కాశీబుగ్గ: పలాస మండలం అల్లుఖోల బస్టాండ్‌లో నివాళులర్పిస్తున్న స్థానికులు



సోంపేట: బస్టాండ్‌వద్ద రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేస్తున్న మాజీ ఎమ్మెల్యే సాయిరాజ్, ఎంపీపీ నిమ్మన దాస్

అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి

● ఇచ్ఛాపురం సీఐ చిన్నంనాయుడు

ఇచ్ఛాపురం: ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ప్రత్యేక దృష్టి సారిస్తామని ఇచ్ఛాపురం సీఐ మీసాల చిన్నంనాయుడు తెలిపారు. పట్టణంలోని పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో సోమవారం బాధ్యతలు చేపట్టిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. ఇచ్ఛాపురం మున్సిపాలిటీ పరిధిలో ట్రాఫిక్ సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ప్రతి దుకాణం వద్ద సీసీ కెమెరాలను యజమానులు విధిగా ఏర్పటు చేసుకోవాలన్నారు. సైబర్ క్రైమ్ పట్ల ప్రజలంతా అవగాహన కలిగి ఉండాలని, ఎవరైన సైబర్‌క్రైమ్‌కి గురైనట్‌లైతే వెంటనే 1930 టోల్‌ఫ్రీనంబర్‌కి సంప్రదించాలని వివరించారు. గుర్తు తెలియని ఫోన్‌నంబర్లతో వచ్చిన కాల్స్‌కి వ్యక్తిగత వివరాలను ఇవ్వకుండా అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. యువత చెడుస్నేహాలు, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తుపదార్థాలకు బానిస కాకుండా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలన్నారు. మైనర్, రాష్, డ్రంక్ అండ్ డ్రైవ్‌ల నివారణలో భాగంగా ప్రత్యేక డ్రైవ్ చేపడతామన్నారు. ఈవ్‌టీజింగ్ లేదా మహిళలు, యువతుల పట్ల అనుచితంగా ప్రవర్తించేవారిపై నేరుగా గాని ఫోన్ ద్వారా పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. రాష్ట్రప్రభుత్వం ఆదేశాల మేరకు వినాయక చవితి ఉత్సవాల అనుమతుల కోసం సింగిల్ విండో విధానాన్ని అందుబాటులోనికి తీసుకొచ్చిందన్నారు. ముందుగా ఉత్సవాలకు సంబంధించి వాట్సాప్ ద్వారా 7995095800 నంబర్‌కి హాయ్ అని మెసేజ్ చేస్తే నిరభ్యంతర సర్టిఫికెట్‌కు అవసరమైన సూచనలు మొబైల్‌ఫోన్‌కి వస్తాయని వాటిని పూర్తి చేయాలని సూచించారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కోసం ముందస్తు గా అనుమతులు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో పట్టణ ఎస్సై ఇ.చిన్నంనాయుడు ఉన్నారు.



మాట్లాడుతున్న సీఐ చిన్నంనాయుడు

పింఛన్లు నిలిపివేస్తే ఎలా?

● ఎంపీడీవోను ప్రశ్నించిన ఎమ్మెల్సీ రామారావు

ఇచ్ఛాపురం రూరల్: ఎవరికైనా పింఛన్ ఇవ్వాలంటే అన్ని అర్హతలు, పత్రాలు ఉంటేనే మంజూరు చేస్తారు. కానీ ఫిర్యాదు వచ్చిందని అప్పటివరకూ తీసుకున్న పింఛన్లను నిలిపివేస్తే ఎలా ఎమ్మెల్సీ నర్తు రామారావు ఎంపీడీఓ ఈశ్వరరావును సోమవారం ప్రశ్నించారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి ఓటు వేశారన్న నెపంతో స్థానిక ఎమ్మెల్యే బెందాళం అశోక్ మశాఖపురం గ్రామానికి చెందిన ఆరుగురు లబ్ధిదారులకు సెప్టెంబర్ నెల అందించే పింఛన్‌ను తాత్కాలికంగా నిలిపివేయాలంటూ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో పింఛన్లు నిలిపి వేసిన ఆరుగురు లబ్ధిదారులు ఎమ్మెల్సీ రామారావును సంప్రదించారు. దీంతో ఎంపీడీవో కార్యాలయానికి ఎమ్మెల్సీ వెళ్లి పింఛన్ల విషయమై ఎంపీడీవో ఈశ్వరరావును నిలదీశారు. దీంతో గడువు ఉన్నందున లబ్ధిదారులకు పింఛన్లు ఇస్తామని ఎంపీడీవో ఈశ్వరరావు ఎమ్మెల్సీకి హామీ ఇచ్చారు. మండల కన్వీనర్ పాతిర్ల రాజశేఖరరెడ్డి, ఎంపీపీ బోర పుష్ప, వైస్ ఎంపీపీలు దువ్వు వివేకానందరెడ్డి, దున్న గురుమూర్తి, సర్పంచ్‌లు నర్తు వరప్రసాద్, నీలాపు సారధిరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు ఆశి మంధాకినీ, నీలాపు జగదీష్‌రెడ్డి, కౌన్సిలర్ బచ్చు జగన్‌రెడ్డి ఉన్నారు.



తమ పింఛన్లు తొలగించారంటూ ఎమ్మెల్సీ రామారావుకు మొరపెట్టుకుంటున్న బాధితులు

మాజీ మంత్రి పరామర్శ

వజ్రపుకొత్తూరు రూరల్: అక్కుపల్లి గ్రామానికి చెందిన ఎంపల్లి పాపారావు, బైపల్లి గ్రామానికి చెందిన మడ్డు పూజ, మంచినీళ్లపేటకు చెందిన సూరాడ అప్పలస్వామి ఇటీవల మృతి చెందారు. దీంతో వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు సోమవారం పరామర్శించారు. మృతికి కారణాలను అడిగి తెలుసుకొని సంతాపం తెలియజేశారు. అలాగే బైపల్లి గ్రామానికి చెందిన నిరంజన్ ఇటీవల ప్రమాదానికి గురై ఇంటి వద్ద చికిత్స పొందుతుండటంతో నాయకులతో కలిసి మంత్రి పరామర్శించారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పార్టీ నాయకులు లండ రామలింగం, ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్, దువ్వాడ మధుకేశ్వరరావు, వడ్డి కరుణకర్, బత్తిని లక్ష్మీనారాయణ, డొంక విద్యాసాగర్, దున్న రమేష్, మడ్డు సుధీర్, దానేష్, కె.ఢిల్లేశ్వరరావు, బమ్మిడి సంతోష్, తిర్రి రాజారావు ఉన్నారు.



మృతుని కుటుంబానికి పరామర్శిస్తున్న మాజీ మంత్రి అప్పలరాజు

పెట్రోల్ బంకు తనిఖీ



డీజిల్‌ను పరిశీలిస్తున్న సీఎస్‌డీటీ రవికుమార్

కాశీబుగ్గ: మందస మండలం హరిపురం గ్రామ శివారులో ఉన్న పెట్రోల్ బంకును పౌర సరఫరాల అధికారులు సోమవారం పరిశీలించారు. ఆదివారం రైతులు ట్రాక్టర్ల కోసం డీజిల్ తీసుకెళ్లగా అందులో నీరు ఉందని వారంతా ఆరోపణలు చేయడం, పత్రికలలో వార్తలు రావడంతో అధికారులు స్పందించారు. మందస మండలం పౌర సరఫరాల ఉప తహసీల్దారు రవికుమార్, రెవెన్యూ సిబ్బంది పెట్రోల్ బంకులోని పెట్రోల్, డీజిల్ పంపులు, నాణ్యతా ప్రమాణాలు పరిశీలించారు.

మొక్కలతో పర్యావరణ పరిరక్షణ

కంచిలి: పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ తమ వంతుగా మొక్కలు నాటాలని తహసీల్దార్ వై.జయలక్ష్మి, సోంపేట సీఐ బి.మంగరాజు అన్నారు. వన మహోత్సవం, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ పుట్టిన రోజును పురస్కరించుకొని సీతయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండపల్లి నుంచి తలతంపర గ్రామం వరకు రోడ్డుకు ఇరువైపులా వంద మొక్కలు సోమవారం నాటారు. పాఠశాల విద్యార్థులు, ఆశ్రమ నిర్వాహకుడు గుళ్ల రమేష్ పాల్గొన్నారు.



మొక్క నాటుతున్న తహసీల్దార్ జయలక్ష్మి

రెంటికోటలో పారిశుద్ధ్య పనులు

కాశీబుగ్గ: పలాస మండలం రెంటికోట పంచాయతీలో సోమవారం ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపట్టారు. నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పంచాయతీలో రోడ్డుపై నీరు నిలబడి పోవడంతో పాటు పంచాయతీ అంతా దుర్గంధంగా మారింది. ఈ సమస్యపై 'సాక్షి'లో ఆదివారం కథనం ప్రచురితమైంది. దీనిపై అధికారులు స్పందించి నివారణ చర్యలు చేపట్టారు. రెంటికోట పంచాయతీ పరిధిలో ఉన్నటువంటి రోడ్డుకు ఇరువైపులా వరదనీటిని తొలగించారు. అనంతరం వీధులలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టారు. పంచాయతీ సర్పంచ్, కార్యదర్శి పనులను పర్యవేక్షించారు.

సాక్షి ఎఫెక్ట్...



నీటిని తొలగించి బ్లీచింగ్ చల్లుతున్న పారిశుద్ధ్య కార్మికులు

అరసవల్లిలో వనమహోత్సవం

అరసవల్లి: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అరసవల్లి సూర్యనారాయణ స్వామి వారి ఆలయ ఆవరణలో ఈవో డి.ఎల్.వి.రమేష్‌బాబు ఆధ్వర్యంలో వనమహోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. ఇంద్రపుష్కరిణి ఆవరణలో ఈవో రమేష్ బాబు, ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మలు మొక్కలు నాటారు. అర్చకబృందం, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.